

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


# వినతులు స్వీకరించిన ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొన్న జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధ్యతల నుండి వినతులు స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో యస్.పి. మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 119 ఫిర్యాదులు వచ్చాయి. తెలంగాణ, మిర్యాలగూడకు చెందిన వ్యక్తిని, కావలికి చెందిన దేవరకొండ కిషోర్ అనే వ్యక్తి, అతని అనుచరులు తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తానని నమ్మించి రూ. 40.90 లక్షలు నగదు తీసుకొని మోసం చేశారని, అడిగితే చంపుతానని బెదిరిస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, డిటిసి డిఎస్పి గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్‌బి సిఐలు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికవర్ సేవలు అభినందనీయం : జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** సామాజిక సేవలో మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం ముందుండి అనేక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అన్నారు. మెడికవర్ హాస్పిటల్ సంస్థ తరపున ఛైర్మెన్ డాక్టర్ అనీల్ కృష్ణారెడ్డి సూచనలతో పోలీసు శాఖకు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి 100 బారికేడ్లను అందజేశారు. 7లక్షల విలువైన ఈ బారికేడ్లను నెల్లూరులోని పోలీసు కవాతు మైదానంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా జిల్లా పోలీసు శాఖకు మెడికవర్ హాస్పిటల్ సంస్థ అండగా ఉందని కొనియాడారు. పోలీసులకు అనేక సందర్భాల్లో ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం గతంలో కూడా అనేక కార్యక్రమాలను నిర్వహించారన్నారు. తాజాగా 100 బారికేడ్లను అందించడం అభినందనీయమంటూ మెడికవర్ హాస్పిటల్ ఛైర్మెన్ డాక్టర్ అనీల్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మెడికవర్ హాస్పిటల్స్ ఉన్నప్పటికీ నెల్లూరులోని మెడికవర్ ఎంతో ప్రత్యేకమైందన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ సంస్థ ఛైర్మెన్ డాక్టర్ అనీల్ కృష్ణారెడ్డి నెల్లూరుజిల్లా వాసి కావడంతో నెల్లూరుపై ఆయన ప్రత్యేక అభిమానం చూపుతుంటారని గుర్తు చేశారు. మెడికవర్ హాస్పిటల్ జిల్లా పోలీసు శాఖకు ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో కూడా పోలీసులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని, అనేక శస్త్ర చికిత్సలు తక్కువ ఫీజులతోనే నిర్వహించామన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా నేడు 7లక్షల విలువైన 100 బారీ కేడ్లు ఇవ్వడం జరిగిందని, భవిష్యత్తులో కూడా పోలీసు శాఖ ఏది కోరితే దాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సౌజన్య, నగర డిఎస్పీ సింధు ప్రియ, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్, భద్రత కో ఆర్డినేటర్ అనీల్, పిఆర్వో చందు వర్మ, ట్రాఫిక్ విభాగం సిఐలు వెంకటరెడ్డి, రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సిఐలు వెంకటేశ్వరరావు, శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## చిరునవ్వే ఆయన విజయ రహస్యం



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** నూడా వైస్ చైర్మన్ గా తక్కువ రోజులే పని చేసినప్పటికీ పరిపాలనలో ఆయన చిరునవ్వుతోనే పాలన సాగించడంలోనే ఆయన విజయ రహస్యం ఉందని సోమవారం నుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన నుడా విసి సూర్యతేజ ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అభినందించారు. బదిలీపై వెళుతున్న సూర్యతేజను అయన సతీమణిని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి దంపతులు ఘనంగా సత్కరించారు. వేద పండితుల చేత ఆశీర్వచనాలు అందించారు. గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. వైస్ చైర్మన్ సూర్యతేజ తో కలిసి నుడా అభివృద్ధికి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. కమిషనర్‌గా, నుడా వైస్ చైర్మన్ గా సమర్థవంతమైన పరిపాలన అందించారని వెల్లడించారు. సూర్య తేజ బదిలీపై వెళ్లిపోవడం బాధగా ఉన్నప్పటికీ.. ఉన్నత స్థానానికి వెళ్తున్నారని సంతోషం ఉందన్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ఉండే ప్రజల మన్ననలను సూర్యతేజ సంపాదించుకున్నారని అయన అన్నారు. ఎన్టీఆర్ నక్లెస్ రోడ్డు ను, ఇరుకళాల అమ్మ వారి ఘాట్ ను నుడా ఆధ్వర్యంలోనే పూర్తి చేయడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. అలాంటి అధికారి ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ఎవరికైనా సులువు అవుతుందన్నారు. ఈ అభినందన సభలో కోటంరెడ్డి సతీమణి సంధ్య, కమిషనర్ సూర్యతేజ సతీమణి అమూల్య,సిపి హిమబిందు, నుడా సెక్రెటరీ పెంచలరెడ్డి, నుడా అధికారులు పాల్గొన్నారు.

## మే నెల 1న ఆత్మకూరులో సీఎం పర్యటన

- త్వరలో అధికారికంగా ఖరారు కానున్న సీఎం పర్యటన
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- అధికారులు సంసిద్ధంగా ఉండాలని మంత్రి ఆనం ఆదేశం



**నెల్లూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** మే నెల 1వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు ఆత్మకూరులో పర్యటించనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఇప్పటికే సీఎం కార్యాలయం నుంచి తనకు ప్రాథమికంగా సమాచారం అందిందని, త్వరలోనే అధికారికంగా ఖరారు కావాల్సి ఉందని మంత్రి చెప్పారు. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం పర్యటన కు ముందస్తుగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులతో ప్రాథమికంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేనెలా ఒకటిన ఆత్మకూరు సమీప గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం, నారంపేట వద్ద ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్కు ప్రారంభోత్సవం, పార్టీ కార్యకర్తలతో సమావేశంలో సీఎం పాల్గొంటారని ప్రాథమికంగా సమాచారం అందినట్టు మంత్రి చెప్పారు. సీఎం పర్యటనకు సంబంధించి అనువైన ప్రాంతాన్ని హెలిప్యాడ్ కోసం ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఆర్ అండ్ బి, రెవెన్యూ, పోలీసు, ఎలక్ట్రికల్, మున్సిపల్ శాఖల అధికారులు సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. త్వరలో సీఎం పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఖరారు కానున్నట్లు మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, డీఎస్పీ వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఎస్ ఈ గంగాధర్, ఈఈ మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు కోతలు ఫుల్...

### అధికారుల సమాధానం నిల్ వార్త కథనానికి స్పందించిన ఏఈ



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** సోమవారం కరెంటు కోతలు ఫుల్, అధికారులు సమాధానం నిల్ అను వార్త పత్రికలో ప్రచురితమైన వార్తకు ఏఈ పెంచల ప్రతాప్ స్పందించారు. వార్త పత్రిక ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ కరెంటు ఆఫీసులో ఉన్న షిఫ్ట్ ఆపరేటర్లు వద్ద ఉన్న ఫోన్ నెట్‌వర్క్ సరిగా లేని కారణంగా కరెంటు కోత సమయంలో ఫోన్ పని చేయని మాట వాస్తవం అని ఉన్నతాధికారుల సూచనలు అందుబాటులో ఉండేందుకు కృషి చేస్మాని ఆయన తెలిపారు. అలాగే 24 అవర్స్ సబ్ స్టేషన్‌లో స్టాఫ్ అందరూ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు. అలాగే గ్రామాలలో ఎక్కడైనా పాత లైన్లు ఉంటే వాటిని మార్చి ఉన్నతాధికారులు సూచనల మేరకు కొత్త లైన్లు వేసే ఏర్పాటుకు తొందరలో శ్రీకారం చుడుతామని ఆయన తెలిపారు.

## కండలేరులో 45.801 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో వారం ఉదయం నాటికి జళాశయంలో 45.801 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 235 క్యూసెక్కులు, లో లేవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చోప్పున మొత్తం 315 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వుంటే కఠిన చర్యలు

- పీ జి ఆర్ ఎస్‌కు 300 అర్జీలు
- నిర్దిష్ట గడువులోగా రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి
- అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, డిపివో శ్రీధర్ రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంపై ఆయాశాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.

**అర్జీదారులకు మంచినీరు, భోజన వసతి ఏర్పాట్లపై విశేష స్పందన** ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు వస్తున్న అర్జీదారులకు కలెక్టర్ మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించడం పట్ల విశేష స్పందన లభిస్తోంది. గత మూడురోజులుగా ఎండ తీవ్రత పెరిగిన దృష్ట్యా సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారులకు మంచినీరు, భోజన సదుపాయాలు ఊరటనిచ్చాయి. దీంతో అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గ్రావెల్ మాఫియాపై ఎమ్మెల్యే ఉక్కు పాదం





**వింజమూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో జరుగుతున్న గ్రావెల్ మాఫియా పై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉక్కుపాదం మోపారు. సోమవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మంది మార్బలంతో కాకుండా తన వాహనంలో నల్లగొండ్ల గ్రామంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకం ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. అక్కడ ఒక హిటాచి వాహనంలో పెద్ద మొత్తంలో గ్రావెల్‌లోడ్‌తో టిప్పర్లు ట్రాక్టర్లకు గ్రావెల్ ఎత్తుతున్న దృశ్యం చూసి ఆశ్చర్య పోయాడు. గ్రావెల్ మాఫియా ఇంతలా బరితెగించి గ్రావెల్ తరలిస్తుంటే అధికారులు చూస్తూ ఉండిపోవడం ఎమ్మెల్యేకు ఆశ్చర్యం కలిగించింది. వెంటనే సంబంధిత మండల స్థాయి అధికారులను నల్లగొండ్ల గ్రామానికి రావాలని ఆదేశించడంతో అధికారులు హుటాహుటీన నల్లగొండ గ్రామానికి చేరుకున్నారు. ఇంత పెద్ద మొత్తంలో గ్రావెల్ తరలిస్తుంటే ఏం చేస్తున్నారని అధికారులుపై ఆగ్రహించాడు ఎమ్మెల్యే గ్రావెల్ తరలింపు వద్దకు వచ్చాడన్న సమాచారం తెలియడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘటన స్థలం వద్దకు వచ్చారు. గ్రామస్తులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధికారులు తీరుపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతంలో అక్రమ గ్రావెల్ మాఫియా గురించి తెలియజేసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గ్రామ ఉప సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు భోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, అన్నపరెడ్డి శ్రీనివాసులురెడ్డి భరోసా అండదండలతో ఇంత పెద్ద ఎత్తున నల్లగొండ్లలో గ్రావెల్ తరలించుకుని పోతున్నారని పంచాయతీ పాలకవర్గం తమది కాబట్టి పంచాయతీ తీర్మాన్ని ఇస్తాం గ్రావెల్ తగిలించుకో వెళ్లండి భరోసా ఇవ్వడంతో గ్రావెల్ మాఫీ ఇష్టానుసారం రెచ్చిపోతున్నారని ప్రతి నెల ఒప్పందం మేరకు అధికారులకు స్థానిక నేతలకు ముడుపులు పోవడంతో నోరు మెదపడం లేదన్నారు. గ్రామస్తులు ఆవేదనను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నల్లగొండ గ్రామస్తులు తమ గ్రామ సమీపంలో నల్లకొండ వద్ద పెద్ద పెద్ద వాహనాలతో గ్రావెల్ లోడుతూ డంపింగ్ చేస్తూ టిప్పర్లతో బయటకు తరలిస్తున్నారని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని చెప్పడంతో తానే స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చిందన్నారు. నియోజకవర్గం ప్రజలు ఎంతో పెద్ద మనసుతో మొన్నటి ఎన్నికల్లో నన్ను దీవించి గెలిపించడం జరిగిందన్నారు. తాను కూడా ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ప్రభుత్వం దృష్టికి అనేక ప్రతిపాదన సిద్ధం చేసుకుని తాను ప్రయత్నిస్తుంటే, ఈ ప్రాంతంలో కొంత మంది పనికట్టుకుని తన పేరు చెప్పుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని, తాను ఎప్పుడు కూడా అక్రమార్కులకు తావు ఇవ్వనని ఎవరైనా తన పేరు చెప్పుకొని అక్రమాలకు పాల్పడితే అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు అలసత్వం ప్రదర్శిస్తూ అక్రమార్కులకు తావిస్తే చర్యలు తప్పని అధికారులు హెచ్చరించారు. నియోజకవర్గ సంపదను అక్రమంగా దోచుకోవాలని దుర్మార్గులను విడిచి పెట్టేది లేదని మన విలువైన సంపదను మనమే కాపాడుకోవాలని అధికారులు సూచించారు. అక్రమ గ్రావెల్ రవాణా మాఫియా పై రెవెన్యూ ఇరిగేషన్ పోలీసు అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. గ్రావెల్ తరలింపుకు వినియోగిస్తున్న ఒక హిటాచి రెండు టిప్పర్లు నాలుగు ట్రాక్టర్లను సీజ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. అలాగే ఈ గ్రావెల్ మాఫియా సూత్రదారులను విచారించాలని అవసరమైతే కేసు నమోదు చేయాలని పోలీసులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హమీద్, కలిగిరి సీఐ వెంకట నారాయణ, వీఆర్వో నరసింహారెడ్డి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నపరెడ్డి తిరుపాలురెడ్డి, బొల్లా సుబ్రహ్మణ్యం, వీరంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయుడు, మురళి, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పార్టీ అధ్యక్షులుపై అక్రమ కేసులు సరికాదు

### ఉదయగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి




**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** ఉదయగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నేతలు తమ పలుకుబడిన ఉపయోగించి కోర్టులో బెయిల్ కూడా రాకుండా ప్రయత్నాలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు పాలన అందించడం మానేసి వైఎస్ఆర్ సీపీ నాయకులను అక్రమ కేసులతో వేధించడమే పనిగా పెట్టుకున్నారు. కాకాని గోవర్ధన్ రెడ్డి రైతుల సమస్యల పైన, ఫీజు రియంబర్స్మెంట్, ఇతర ప్రజా సమస్యలపై బలంగా తన గొంతు వినిపిస్తున్నాడని ఆయనపై అక్రమ కేసులు పెట్టడం జరిగింది. ఇదేవిధంగా ప్రతి ఒక్కరు గొంతు నొక్కాలని కూటమి నాయకులు పనిగా పెట్టుకున్నారు. ఇది సరైన పద్ధతి కాదు మా అన్నగారైన మేకపాటి రాజమోహన్ రెడ్డి మొదటిసారి ఉదయగిరి శాసనసభ్యునిగా ఎన్నికైన సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శాసనసభ్యుడు అంటే రాజమోహన్ రెడ్డిలా ఉండాలని మెచ్చుకున్నారు. పార్టీలు చూడకుండా ఒకకాంగ్రెస్ఎమ్మెల్యేగాఉన్నమాఅన్నను తెలుగుదేశం ముఖ్యమంత్రిగా ఉన్న రామారావు మెచ్చుకోవడం జరిగింది. అటువంటి రాజకీయాలను వదిలేసి ఎదుటి పార్టీ వ్యక్తులను ఇబ్బంది పెట్టడం పనిగా పెట్టుకుని ఇప్పుడు చంద్రబాబు ప్రవర్తిస్తున్నా రు. ఎన్నికల ముందు అలివి గాని హామీలతో మేనిఫెస్టో ప్రకటించి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలను నమ్మించి అధికారం చేపట్టిన చంద్రబాబు గెలిచిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు ఏవయ్యా అంటే ఆకాశం వైపు చూసి పథకాలు ఎలా అమలు చేయాలో అర్థం కావడం లేదు, భయం వేస్తుంది చెప్పున్నారు తప్ప ఇచ్చిన హామీలను నెరవేర్చే ఆలోచన చేయడం లేదు. చంద్రబాబు గారు ప్రజలనే కాకుండా కుటుంబ సభ్యులను కూడా మోసం చేసిన వ్యక్తి, రామారావు కుటుంబ సభ్యులను ఎలా మోసం చేశాడో, దూరం పెట్టాడో మనం చూశాం. చంద్రబాబు 2014 - 19 మధ్యలో నేను చెప్పిన హామీలు ఏవి నెరవేర్చకపోయినా మళ్లీ నన్ను ఇప్పుడు నన్ను ఓటేశారు కదా అని ఆలోచనలో ఉన్నాడు. ఆయన ఇచ్చిన హామీలు నమ్మి మనిషి ఎంతో కొంత మారి ఉంటాడు అనే ఉద్దేశంతో ఓట్లు వేసి గెలిపించుకొని ముఖ్యమంత్రి చేసుకున్నందుకు ఈరోజు ఈ శిక్ష అనుభవిస్తున్నాం. ఇంకో నాలుగు సంవత్సరాలు అనుభవించాల్సిందే కానీ ఇప్పటినుండి అయినా ఆయన మాది ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఇదేవిధంగా అక్రమ కేసులు, గొడవలు చేస్తూ అందరిని భయపెట్టాలనుకుంటే కుదరదు. ఇప్పటికైనా ఆయన మారి సరైన పాలన చేస్తాను ఆశిస్తున్నామని అన్నారు.

# రాములోరి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

- భక్తుల రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు ప్రతిధ్వనించాయి
- భక్తిశ్రద్దలతో స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి





**ఇందుకూరుపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం రాముడుపాలెం గ్రామ పరిధిలోని ఎర్రంకిదిబ్బ రామాలయాలంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యేని ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి భక్తిశ్రద్దలతో స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవాన్ని భక్తులతో కలిసి తిలకించారు. తెలుగు సంస్కృతి , సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవంలో టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోదూరు కమలాకర్‌రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, విజయ్, బండ్ల మల్లిఖార్జున, బండ్ల ఉదయ్‌లతో పాటు స్థానిక టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారణాయుధాలతో తిరుగుతూ దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**ముత్తుకూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** సమాజంలో మాదకద్రవ్యాలను సేవించి మారణా యుధాలతో తిరుగుతు దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వేపల్లి నియోజ కవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సోమవారం ముత్తుకూరు మండల కేంద్రంలోని ఎస్పై విశ్వనాథ్ రెడ్డికి వినతి పత్రం అందజేసి కోరారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ యువతని చెడు వ్యసనాలకు బానిసలను చేసి వారి స్వలాభాల కోసం వారిని ప్రోత్సహిస్తున్న కొంతమంది వ్యక్తులకి గౌరవ ప్రదంగా విన్నవిచ్చుకుంటున్నామన్నారు. మీ వల్ల కొన్ని జీవితాలు నాశనం అయిపోతూ, కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతూ వున్నారని, ప్రజలు సమాజంలో భయభ్రాంతులకు గురయ్యే విధంగా చేస్తున్నారన్నారు. ఇది మీకు మంచిది కాదని, కూటమి ప్రభుత్వం కూకటి వేళ్ళతో పీకి యువతని గాడిలో పెట్టే ప్రయత్నం గట్టిగానే చేస్తుందన్నారు. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని ముందస్తుగా మేలుకొంటారని హెచ్చరిస్తున్నామన్నారు. యువత దేశం తలెత్తుకునేలా సమాజం బాగుపడేలా తయారు చేయాల్సింది పోయి వారి జీవితాలని చిన్నాభిన్నం చేసే విధంగా చెడు వ్యసనాలకు బానిసలను చేస్తున్న ఓ.. దౌర్భాగ్యులారా మీరు, మీ చేష్టలకి, అవినీతి, అక్రమాలకు అమాయకులు బలైపోకుండా కూటమి ప్రభుత్వం కాపాడు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి, బోలా అశోక్, శ్రీను, కిషోర్, సందూరి శ్రీహరి, రహమాన్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరికుంటపాడు ఉన్నతపాఠశాల వార్షికోత్సవం



**వరికుంటపాడు, ఏప్రేల్21, ప్రభాతవార్త:** వరికుంటపాడు ఉన్నతపాఠశాల వార్షికో త్సవం ప్రధానోపాధ్యాయుడు డి వీరభద్ర య్య ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగ ఎంఇఒటు రమణయ్య, వివిద పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు. వార్షికోత్సవంలో భాగంగ విద్యార్థినీ, విద్యార్దులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్దుల కేరింతలనడుమ సాంస్కృ తిక కార్యక్రమాలు అట్టహాసంగ నిర్వహించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన తెలుగు ఉపాధ్యా యురాలు కె సుభద్ర దంపతులను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కాకొల్లువారిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు పి బాలభాస్కర్, విద్యాకమిటి చైర్మన్ చావ లక్ష్మినారాయణ ,విద్యార్థినీ, విద్యార్దులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డు దారులు ఈకెవైసి పూర్తి చేసుకోవాలి



**చేజర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** మండలంలోని రేషన్‌కార్డు దారులు ఈకెవైసి ని పూర్తి చేసుకోవాలని తహసిల్దారు బి .మురళీ తెలిపారు. ఈ సందర్భంగా తహసి ల్దారు కార్యాలయంలో ఈకెవైసిపై గ్రామ రెవిన్యూ అధికారులతో సోమవారం సమా వేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు మండలంలో ఈకెవైసి 18 వందల 28 మంది నమోదు కాలేదని అన్నారు. వీరందరు స్దానిక రేషన్ డీలర్లు గ్రామ రెవిన్యూ అధికారుల వద్ద ఈకె వైసి చేయించుకోవాలని తెలిపారు. అలాగే బయోమెట్రిక్ సమస్య ఉన్న వారు ఆదార్ సెంటర్ నందు ఆదార్ అప్‌డేట్ చేయించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సివిల్ సప్లయ్ టిడి రవి, గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గోన్నారు.

## రైతుల నుండి మట్టి నమోనాలు స్వీకరించండి



**చేజర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని రైతులకు సంబందించి 2025 -26 సంవత్సరానికి మట్టి నమూనాలు స్వీకరించాలని మండల వ్యవసా యశాఖా ధికారి శశిదర్ పేర్కున్నారు. ఈ సందర్భంగా చేజర్ల రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవ సాయ సహాయకులతో మట్టి స్వీకరించే నమూనాలపై సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు మండలం లోని అన్ని గ్రామల నుండి 810 మట్టి నమూ నాలు స్వీకరించాలని అన్నారు. అలాగే ప్రతి రైతు సేవా కేంద్రం నుండి రైతులకు సంబందించి 50 మట్టినమూనాలు స్వీకరించే విధంగా చూసుకోవాలని తెలిపారు. ఇందుకు సంబందించి రైతులకు సంబందించిన పోటో ,యాప్‌లో అప్‌లోడు చేసుకోవాలనిన తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు పాల్గోన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎంపిడిఒ




**బుచ్చి ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిడిఒ శ్రీహరి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎండలు ఎక్కువగా ఉన్నాయి, వేసవి తాపం ఎక్కువగా ఉండ డం వల్ల ఎంపిడిఒ కార్యాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగి ందని అన్నారు. కార్యాలయానికి వచ్చే వారికి దాహం తీర్చడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించండి



**చేజర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** తల్లిదండ్రులు తమ పిల్లల్ని అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించా లనివారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పాడలని చేజర్ల మండలం యూటిఎఫ్‌నాయకులు కోరారు. మండలంలోని చిత్తలూరు గ్రామం లో విద్యార్దుల తల్లిదండ్రులు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించాలని కోరారు. అలాగే ప్రభు త్వ పాఠశాలలో ఉన్న వసతులను ప్రభుత్వం అందించే పధకాలను వివరించారు. ఈకార్యక్రమంలో యూటిఎఫ్‌నాయకులు మాదాల రవిబాబు, రమణ య్య, శ్రీనివాసులరెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## శ్రీగోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవాలు



**కావలి, ఏప్రిల్21 ప్రభాతవార్త :** కావలి పట్టణ జెండాచెట్టు సెంటర్ సమీపంలోని వాటర్‌ట్యాంక్ వద్ద ఉన్న శ్రీ గోవింద మాంబసమేత వీరబ్రహ్మేంద్రస్వామి, లింగస్వ రూప వీరబ్రహ్మేంద్రస్వామి పంచాహిక దీక్షాయుత విగ్రహప్రతిష్ఠా మహోత్సవాలు ఈ నెల 30వ తేదీనుంచి మే 4వ తేదీ వరకు జరుగుతాయని వీరబ్రహ్మోపాసకులు కోనా నరసింహస్వామి తెలిపారు. 5 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే 4వ తేదీన గోవిందాసమేత బ్రహ్మంగారి విగ్రహ ప్రతిష్ఠ, లింగస్వరూప వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహప్రతిష్ఠ వైభవోపేతంగా జరుగుతాయని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కావలిలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీ
## మందా కృష్ణమాదిగ 30యేళ్ల సుదీర్ఘ పోరాటం ఫలించింది



**కావలి, ఏప్రిల్21 ప్రభాతవార్త :** పద్మశ్రీ మందా కృష్ణమాదిగ 30యేళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించగలిగామని ఎస్సీ నేతలు తెలిపారు. కావలిలో సోమవారం ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మందా కృష్ణమాదిగ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పి ంచారు. మందా కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్‌చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఎస్‌పి కావలి నియోజకవర్గ అధ్యక్షుడు అక్కిలిగుంట ఏసుమాదిగ నాయకత్వంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లుమాదిగ, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు మందా వెంకటేశ్వర్లుమాదిగ, జిల్లా అధ్యక్షుడు కొప్పర్తి కొండయ్యమాదిగ, ఎంఎల్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు గౌడ్‌పేరు కొండయ్యమాదిగ ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా ఎంఆర్‌పియస్ ఉద్యమాలు నడిపించడంలో మందా కృష్ణమాదిగ ఎదుర్కొన్న కష్టాలు, సాధించిన విజయాలపై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ తీర్పును అందించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు, అందుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ఆర్డినెన్స్‌తో ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేసిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పియస్ నాయకులు చేవూరి కిరణ్‌మాదిగ, ఎంఎస్‌పి మహిళానేత జానకీమాల, ఎంఆర్‌పియస్ పట్టణ అధ్యక్షుడు మందా మహేష్‌మాదిగ, కత్తి శివయ్యమాదిగ, చేవూరి వరప్రసాద్‌మాదిగ, కావలి నియోజకవర్గ ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు సీతారామయ్య, ఒరుపల్లి సుధాకర్, మందా భాస్కర్, రాధయ్య, సుకుమార్, చంద్రశేఖర్, శ్రీహరి, రమణయ్య, చినరాములు, రాఘవులు, సింగయ్య, తదితరులు పాల్గొన్నారు. కావలి నియోజకవర్గంలోని పరిసర గ్రామాలైన అరుంధతిపాలెం, ముసునూరు, జమ్మలపాలెం, ఆర్‌సిపాలెం, కొత్తపల్లి, సర్వాయపాలెం, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాలు, కావలి పట్టణంనుండి విచ్చేసిన ఎంఆర్‌పియస్, ఎంఎస్‌ఎఫ్, విహెచ్‌పియస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఏప్రిల్21, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసా మర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 51.666 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 50, ఎన్‌ఎఫ్‌సికి200, పెన్నా డెల్టాకు 1000 , కండలేరు వరద కాలువకు 0 క్యూ సెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.608మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## బసవరాజుపాళెంలో పౌష్టికాహార పక్షోత్సవం



**ఆత్మకూరు, ఏప్రిల్21, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని బసవ రాజుపాళెంలో సోమవారం అంగన్‌వాడీ కార్యకర్త నాగరత్నమ్మ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి సెక్టార్ సూపర్‌వైజర్ నాగేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు వెయ్యిరోజుల సంరక్షణపై అవగాహన పెంచుకోవాలన్నారు. గర్భం లో పిండం ఏర్పడినప్పటి నుండి 2సంవతసరాల లోపు వయసులో చిన్నారుల పెరుగుదల విషయంలో తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవాలన్నారు. ఈవయసులో చిన్నారుల్లో మెదడు పెరుగుదల అధికంగా ఉంటుందన్నారు. కావున తల్లులు ఈ విషయాలను గమనించి తమ పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల గురించి పౌష్టికాహారం గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గృహసందర్శనల ద్వారా తల్లులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వై. కేశవరత్నమ్మ, యు. నాగేశ్వరమ్మ, ఎన్. శారద, ఎన్. రాములమ్మ, పి. సుజాత , గర్భవతులు, బాలింతలు, మహిళలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

## వేసవిలో గర్భవతులు జాగ్రత్తలు పాటించాలి



**కందుకూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** వేసవి కాలం వచ్చినందున గర్భవతులు తగిన జాగ్రత్తలు వహించాలని కందుకూరు సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు దూబగుంట 1 అంగన్‌వాడీ సెంటర్ నందు సీడీపీఓ శర్మిష్ట ప్రకాశం ఆదేశాల మేరకు సోమవారం పోషణ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతుల సంరక్షన, అన్నప్రాసన కొరకు గర్భవతులు గృహాలు సందర్శించి వివరాలు నమోదు చేసుకుంటూ, పోషణ విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన కలుగు లాభాల గురించి తెలియజేస్తూ, పోషఖ ఆహార లోపం ఉన్న పిల్లలకు ఎలాంటి ఆహారం అందించాలో చూడాలని తెలియజేశారు. పోషణ ట్రాకర్ యాప్‌లో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేసుకుంటూ, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి సరైన పోషకాహారం అందేలా చూడాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం గురించి పిల్లల తల్లులకు వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎన్. మాధవి, ఎం. బేబీ ఝాన్సీ, వై. స్వాతి, డి. అనూష, బి. సునీత తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీసీ డ్రైనేజీ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** పట్టణంలోని 25వ వార్డు గాయత్రి నగర్‌లో సోమవారం రూ. 10లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సీసీ డ్రైనేజీ శంకు స్థాపన కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వం రావు పాల్గొన్నారు. ముందుగా ఈ శంకుస్థాపన కార్యక్ర మానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి వార్డు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గుర్రం మాల్యాద్రి, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, కంద్రా మాల్యాద్రి, పెంట్యాల సుబ్బారావు, గుర్రం మల్లిఖార్జున, బత్తిన వెంకయ్య, బత్తిన మాల్యాద్రి, చిట్టా బత్తిన మాలకొండయ్య, నవులూరి మాల కొండ య్య, పొడపాటి నాగేశ్వరరావు, రావూరి రామకోటయ్య, ము చ్చు వేణు, శ్రీహరి నాయుడు, కాంట్రాక్టర్ కంద్రా నర్సయ్య, దివి శంకర్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ-2 శ్రీనివాసులు



**ఉదయగిరి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు జిల్లా ఉన్నత పాఠశాల అప్పసముద్రం పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ రోజు నుండి అనగా 21వ తేదీ నుండి ప్రతి పాఠశాలలో 1వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను 2వ తరగతి గదిలో ఆ విధంగా పదో తరగతి వరకు విద్యార్థులను ప్రమోట్ చేసి ఆయా తరగతి గదులలో ప్రవేశం కల్పించి విద్యార్థులచే గేయాలు, కథలు, పద్యాలు, ఏదైనా విషయం గురించి మాట్లాడుతూ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి స్వయంగా పద్యాలు, కథలు, గేయాలు పాడి విద్యార్థులను అలరించారు. వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు దుర్గా ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జెమ్స్ పాఠశాలలో ఘనంగా అకడమిక్ అవార్డ్ ఫంక్షన్




**రాపూరు, ఏప్రిల్21ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని జెమ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మంగళవారం అకాడమిక్ అవార్డ్ పంక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ మోటివేషనల్ అండ్ పర్సనాలిటీ డెవల ప్‌మెంట్ ట్రైనర్ డాక్టర్ వి. సురేష్ బాబు పేరంట్ చైల్డ్ ఓరియంటేషన్ నిర్వహించారు. పిల్లలను సెల్‌పోన్‌కు బానీసలు కాకుండా ఎలా జాగ్రత్తగా పెంచాలి, చిన్నప్పటి నుండి క్రమశిక్షణ ఎలా అలవాటు చేయాలి అన్న విషయాలను ఆయన వివరించారు. జెమ్స్ పాఠశాల దివంగత ప్రధానోపాధ్యాయుడు అభిద్ పేరుపై నిర్వహించిన అబిద్ సార్ మోమోరియల్ స్పోర్ట్స్ మీట్‌లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ఆందజేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారి, వారి ప్రతిభ ఆధారంగా తరగతుల వారిగా పిల్లలకు సర్టిపికేట్‌లు పంపిణీ చేశారు. పాఠశాలలో యూకేజి చదువుతున్న విద్యార్థులు 1వ తరగతిలో అడుగుపెడుతున్న సందర్భంగా వారికి జెమ్స్ లిటిల్ ఛాంప్స్ నుండి జెమ్స్ ప్రైమరీ స్కూల్‌కి స్వాగతం పలుకుతూ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి వారికి సర్టిపికేట్‌లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పౌండర్ కేతా జనార్ధన్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డి, డైరెక్టర్ స్వాతి, ప్రిన్స్‌పాల్ ఆదిల్, హెడ్ మాస్టార్ నరేంద్ర, అకడమిక్ ఇన్‌చార్జ్ వెంకటరత్నం, పలువురు విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గోన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి



**వెంకటాచలం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** వెంక టాచలం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం వ్యవ సాయ ఉద్యా నవన వెలుగు ఐసీడీఎస్ శాఖాల తో ఖరీప్ కార్యచరణ ప్రణాళికపై సమీక్ష నిర్వహిం చారు. ఎంపీడీవో కల్పన మాట్లా డుతూ మండలంలో అధిక శాతంలో ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన అవసరమన్నారు. ఆదిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వరిసాగు చేసిన తర్వాత రైతులందరూ నవధాన్యాలను సాగు చేసినట్లయితే భూమిలో సారవంతం పెరుగుతుందన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని ఆలవరుచుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో డీపీఎం మాలకొండయ్య, ఏడీపీ డీపీఎం మునిరత్నం, వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాస రాజు, ఏవో హరికరుణాకర్ రెడ్డి ఏపీఎం రుక్మిణి, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జ్ టంగుటూరు హిమల్‌కకుమార్ రెడ్డి డీఎం ఎంటి వరలక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కి సంబందించిన ఈకే వైసి నెలాఖరులోపు చేయించుకోవాలి



**మనుబోలు ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** స్దానిక తహసిల్దారు కార్యాయలంలో సోమవారం గ్రీనెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మనుబోలు తహసిల్దారు సుబ్బయ్య మాట్లాడుతు అర్జీ దారులందరు ఈగ్రీవెన్స్‌దేను ఉపయోగించుకోవాలని ప్రతి అర్జీ దారులు వారి సమస్యలను అర్దీ ద్వారా ఇచ్చినట్లయితే ఇక్కడే అన్ని శాఖల అధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీని పిజిఆర్‌ఎస్ రూపంలో ఆన్‌లైన్‌లో ఎక్కించి నిర్ణీత సమయంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా రేషన్‌కి సంబందించిన ఈకెవైసి పూర్తి కాలేదని ఈ నెలాఖరులోగా తప్ప కుండా అందరు చేయించుకోవాలని తెలియజేశారు.

## గర్బవతులకు పౌష్టికాహారంతోపాటు వ్యక్తిగత శుభ్రత అవసరం



**మనుబోలు ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** కోదండరామపురంలోని స్దానిక అంగన వాడీ కేంద్రం నందు పౌష్టికాహార పక్షత్సో వ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ మాట్లాడుతు తల్లి తన గర్బదారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. క్రమం తప్పకుండా ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. గర్బం దాల్చినప్పటి నుండి ప్రసవం తరువాత బిడ్డకు 24 నెలలు వచ్చే వరకు పిల్లలకు ముఖ్యమైన సంరక్షణ రోజలని ఈ రోజుల్లో తల్లికి బిడ్డకు పౌష్టికాహారంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ద వహించాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు విజయమ్మ, సుగుణమ్మ, శ్రీలక్ష్మీ, మునెమ్మ తదితరులు పాల్గోన్నారు.

## నోషనల్ ఖాతా నంబర్‌ను సరి చేయండి



**నెల్లూరు కలెక్టరేట్ ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** జలదంకి మండలం, చిన్న క్రాక గ్రామం సర్వే నెంబర్ 9742బ విస్తీర్ణం, 5.24 సెంట్లు భూమికి సంబంధించి నోషనల్ ఖాతా నెంబర్‌తో నమోదు రైతు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని తక్షణం సాధారణ ఖాతాగా మార్చాలని జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్, సిటీ ఇంచార్జ్ గునుకుల కిషోర్ జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.

## ఎన్నికల హామీగా నిలిచిపోయిన కోవూరు షుగర్ ఫ్యాక్టరీ



**కోవూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** కోవూరులోని పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో ఉన్న సహకార పంచధార కర్మాగారం గత రెండు దశాబ్దాలుగా ప్రతి ఎన్నికల సమయంలో అధికార, ప్రతిపక్ష నాయకులకు ఒక ఎన్నికల హామీగా నిలిచిపోయిందని, చెరుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి. రఘురామయ్య, ప్రధాన కార్యదర్శి పి. శ్రీరాములు తెలిపారు. కోవూరులోని సీతాపోలయ్య భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో విలువైన ఈ ఫ్యాక్టరీకి చెందిన 124 ఎకరాల భూమిని కారుచౌకగా కొట్టేయాలని ప్రయత్నాలు చేసినా చెరుకు రైతు సంఘం ఆ ప్రయత్నాలను ఆపు చేస్తూ న్యాయస్థానాల్లో ఉత్తర్వులు తెచ్చిందన్నారు. 2019లో అప్పటి ఎన్నికల ప్రచారంలో జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదన్నారు. అదేవిధంగా 2024 ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇచ్చి ప్రస్తుతం అమలు చేయకపోగా ఫీజుబులిటీ లేదని ఫ్యాక్టరీని ఏపీఐఐసీకి అప్పగించి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటనలు చేశారన్నారు. దీనికి సంబంధించి భవిష్యత్ కార్యాచరణ కోసం ఈ నెల 24వ తేది షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో జరిగే సదస్సులో ఫ్యాక్టరీ షేర్ హోల్డర్లు, రైతులు ఫ్యాక్టరీ అభివృద్ధి కోరే వారు పాల్గొనాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆలిండియా చెరుకు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రవీంద్రన్, రాష్ట్ర చెరుకు రైతు సంఘం కార్యదర్శి సూర్యనారాయణ, తదితరులు పాల్గొంటారన్నారు. ఈ సదస్సును పూర్తి స్థాయిలో జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జె. వెంకమరాజు, సీఐటీయూ నాయకుడు దయాకర్, రైతు సంఘం నాయకులు జి. శేషయ్య, ఎస్‌కే బాబు, పి. మల్లికార్జున, పెద్దబ్బయ్య, జి. బుజ్జయ్య, తదితరులు ఉన్నారు.

## భూసార పరీక్షల ద్వారా రైతులకు అవగాహన



**సీతారామపురం ఏప్రిల్ 21 ప్రభాతవార్త :** సీతారామపురం రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవ సాయ సహాయకులకు భూసారా పరీక్షలు ,మట్టి నమూ నాల సేకరణపై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి పి. చెన్నరెడ్డి నిర్వహిం చారు. అనంతరం వారు మాట్లాడుతు ప్రతి రెవిన్యూ గ్రామంలో ఖరీప్ 2025లో మట్టిన మూనాలను తీయ్యడం జరుగుతుందని తెలిపారు. మండలానికి 420 మట్టినమూనాలు, లక్ష్యం ఇవ్వడం జరిగిందని తెలిపారు. భూసార పరీక్షల వలన నెలలో నత్రజని, బాస్వరం, పోటాష్, ఎంత మేర లభ్యం అవుతుందో రైతులు తెలుసుకోవచ్చునని తెలిపారు. సూక్ష్మ పోషకాలు ఎంత మేరకు నేలలో ఉన్నాయో తెలుసుకొని వాటికి అణుగుణంగా రైతులు ఎరువులను పాటించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఇఒ సాంబశివయ్య, విఏఏలు పాల్గోన్నారు.

## నిర్దిష్ట గడువులోపు పరిష్కారాలను అందించండి ఇన్‌ఛార్జ్ కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లనుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువులోపు పరిష్కారం అందించాలని అధికారులను ఇన్‌ఛార్జ్ కమిషనర్ వై.ఓ.నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూ రు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభా గం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాల లబ్ధిదారులకు వివిధ కారణాలతో బ్యాంకుల నుంచి రుణాలు అందలేదని, వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా ఇంకా పూర్తికాని నిర్మా ణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయిం చనున్నామని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందుకున్నామని తెలి పారు.ఇంజనీరింగ్ విభాగానికి సంబం ధించి రోడ్లు, డ్రైను కాలువల నిర్మాణం, సివిల్ వర్కులు, వీధి దీపాల ఏర్పాటు తదితర సమస్యలను అందుకున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. విభాగాల వారీగా ఇంజనీరింగ్-7, హౌసింగ్-17, టౌన్ ప్లానింగ్-12, రెవెన్యూ-8, పబ్లిక్ హెల్త్-3, ఎపి సిఐఎస్-6, అకౌంట్ సెక్షన్-2, మొత్తం 55 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖధికారి డాక్టర్ చైతన్య, సెక్రటరీ శ్రీలక్ష్మీ, సిటీ ప్లానర్ పద్మజ,మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నగర పారిశుధ్య పర్యటనలో ఇన్‌ఛార్జ్ కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 21 ,ప్రభాత వార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ కమిషనర్ వై.ఓ. నంద న్ పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక 53, 54 వ డివిజన్లు రైల్వే వీధి, భగత్ సింగ్‌కాలనీ, ఇస్లామ్ పేట,ఆలీ వీధి,జనార్దన్ రెడ్డికాలనీ, వెంకటేశ్వర పురం తదితర ప్రాంతంలో పర్యటిం చారు. రోడ్లపై నిరూపయోగంగా విద్యుత్ స్థంభాలను సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలు, ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పారిశుధ్య విభాగం సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత క్రమం తప్పకుండా జరపాలని సూచించారు.భవన నిర్మాణ సామాగ్రి రోడ్లను ఆక్రమించకుండా వార్డు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. భవన నిర్మాణ సామాగ్రి వీధులకు అంతరాయం కల్పిస్తూ ఉంటే వారి నుంచి జరిమానా వసూలు చేయాలని సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతుల ప్రకారం మాత్రమే కట్టబడి జరిగేలా పర్యవేక్షించాలని అనుమతులు లేని అదనపు నిర్మాణాలు జరుగుతుంటే, ఆయా నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక తడికల బజారు కూడలిలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా క్యాంటిన్లో పాటించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఘనంగా పాఠశాల 60 వ వార్షికోత్సవం



**బుచ్చి ఏప్రిల్ 21 ప్రభాతవార్త** పాఠశాల 60 వ వార్షికత్స వం నారాయణపురంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా రామలింగాపురం క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మీ వ్యవహరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, విచిత్ర వేషదారణలు, అందరిని అలరించాయి.ఈ సందర్భంగా విద్యార్దులను హెచ్‌ఎం రాజ్యలక్ష్మీ అభినందించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్దులలో సృజనాత్మకతను వెలికి తీయివచ్చునని అన్నారు. అనంతరం డాక్టర్ చీదరాల చెన్నయ్య మాట్లాడుతు విద్యతోపాటు, నైతిక,సామాజిక అంశాలపట్ల బాధ్యత కలిగి సమాజ పురోబివృద్ధికి పాడు పడాలని కోరారు.విదార్దులకు శుభదిన్ బోజన్‌ను ఏర్పాటు చేయడం జరి గింది. ఈకార్యక్రమంలో టీచర్ తుమ్మల కల్పన, ఎస్‌ఎంసి చైర్మన్ మోర్ల గోవర్దన్, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, రమణయ్య, ప్రసాద్‌రావు, నరసయ్య, రామ్మహన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబునాయుడ్ని దోషించిన వైసిపి నేత అరెస్టు



**చేజర్ల ఏప్రిల్ 21 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోపాటు కూటమి నేతలను అసభ్యంగా దూషించిన చేజర్ల మండలం పాతపాడు గ్రామానికి చెందిన కాకుమూరి రాజీవ్‌రెడ్డిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు.సిఎం చంద్రబాబుతోపాటు మరి కొందరు టిడిపి నేతలను తిడుతు వీడియో పోస్టు చేయడంతోపాటు వాట్సప్ స్టేటస్‌లో పెట్టుకున్నాడు.నన్నువ్వరు ఏమి చెయ్యలేరు. ఏమి పీకలేరు అంటు దురుసుగా మాట్లాడాడు.ఈ వీడియో బాగా వైరల్ అయిందె.దీంతో కొందరు చేజర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం.

## ప్రాణాలైనా అర్పిస్తాం... బిపిసియల్‌కు భూములు ఇచ్చేదిలేదు ఆర్‌డిఓను కలిసిన ఆనెమడుగు గ్రామస్తులు, రైతులు



**కావలి, ఏప్రిల్21 ప్రభాతవార్త** ప్రాణాలైనా అర్పిస్తాం... బిపిసియల్‌కు భూములు ఇచ్చేదేలేదని కరాఖండీగా తేల్చిచెప్పిన ఆనెమడుగువాసులు. రాష్ట్ర ప్రభుత్వ బిపిసియల్ కంపెనీకి తమ పొలాలు ఇచ్చేదిలేదని కావలి రూరల్ మండలం ఆనెమడుగు గ్రామానికి చెందిన గ్రామస్తులు, రైతులు తెలిపారు. సోమవారం కావలి ఆర్‌డిఓను కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటిసభ్యులు టి.మాల్యాద్రి, పేముల సీతారామయ్య, ఆనెమడుగు గ్రామస్తులు మందా చిన్నయ్య, ఆర్.జయరామిరెడ్డి, కె.రవీంద్ర, తదితరులు మాట్లాడారు. తమ భూములను బిపిసియల్ కంపెనీకి అప్పగించే ప్రయత్నం జరుగుతుందని, ఇది విరమించుకోవాలని హెచ్చరించారు. ఈ భూములు అప్పజెబితే తమ బ్రతుకుదెరువు బుగ్గిపాలవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తమను ఆదుకోవాలన్నారు. తమ భూములు తీసుకోవడాన్ని రాష్ట్రప్రభుత్వం విరమించుకోవాలని కోరారు.

## ప్రజల పట్ల వీఆర్వోలు దృష్టి సారించాలి : తహసిల్దార్



**కొడవలూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** మండలంలోని ప్రజల పట్ల గ్రామ రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసు కుంటూ వేగవంతంగా పరిష్కారం చేయాలని తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్ర జా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా తహ సిల్దార్ స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు స్వచ్ఛందంగా సమ స్యలను తెలియపరిచినట్లైతే పూర్తి విచారణ చేపట్టి శాశ్వత పరిష్కారం చేపడుతుందని తెలియజేశారు. వివిధ శాఖ అధికారులు ప్రజా వేదికలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సునీల్ రెడ్డి, ఐసిడిఎస్ ఏపీ ఎం కృష్ణవేణి,విద్యాశాఖ అధికారి వసంత కుమారి, వ్యవసాయ అధి కారిని సిహెచ్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యతిరేకత వస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు - జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై నిరంతరం నిర్వహిస్తున్న సర్వేల్లో వ్యతిరేకత వ్యక్తమైన అధికారులు సిబ్బందికి ఒకటికి రెండుసార్లు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని, అప్పటికీ వ్యతిరేకత వస్తున్న వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో రీసర్వే పురోగతి, ఉపాధిహామీ, ఆర్‌డబ్ల్యుఎస్, ఎస్టీలకు ఆధార్‌కార్డుల జారీ, పిఎం సూర్యఘర్ యోజన పథకం, పాజిటివ్ పీపుల్ పర్సెప్షన్ మొద్కులైన అంశాలపై సబ్‌కలెక్టరు,ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు,తహశీల్దార్లతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెండవ దశ రీ సర్వే నిర్వహణ గ్రామాల్లో గ్రామసభలు వెంటనే పూర్తి చేయాలన్నారు. నేషనల్ ఖాతాల విషయంలో 25 నుండి మండలాల వారీగా షెడ్యూల్ చేసి సమీక్షిస్తామన్నారు. వేసవి తీవ్రత రోజు రోజుకి పెరుగుతున్న దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పైప్కులైన్ల లీకేజీలు లేకుండా, మోటారు రిపేర్లకు పరిపాలన అనుమతి తీసుకొని వెంటనే రిపేరు చేయించి పూర్తిస్థాయి వర్కింగ్ కండిషన్లో ఉంచాలన్నారు. అదేవిధంగా గత శనివారం సేకరించిన ఇ వ్యర్థాలను మంగళవారం సాయంత్రం లోపు ఆర్డబ్ల్యూఎస్ వారి కార్యాలయంలో తప్పనిసరిగా అందజేయాలన్నారు. నీటిట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ ప్రక్రియ క్రమం తప్పకుండా చేపట్టాలన్నారు. వేసవి తాపం నుండి పేద ప్రజలను రక్షించేందుకు అన్ని గ్రామపంచాయతీల్లోని బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించాలని ఎంపిడివోలను ఆదేశించారు. ఆధార్ కార్డు లేని గిరిజనులకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఆధార్ కార్డులు అందించాలన్నారు. ఈ విషయమై ముందుగా ఆయా మండలాల్లో ఆధార్ ప్రత్యేక క్యాంపుల గురించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని పాఠశాలల్లోని అన్ని ఆర్వో ప్లాంట్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి పాఠశాలలు పున ప్రారంభించే నాటికి సిద్ధంగా ఉంచాలన్నారు. అలాగే ఇప్పటికే పూర్తయిన టాయిలెట్లకు డోర్లు, కిటికీలు బిగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా లబ్ధిదారుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీ, అన్నక్యాంటీన్లు, రేషన్ పంపిణీ, దీపం గ్యాస్ కనెక్షన్లు, ఆర్‌టిసిసేవలు, విద్యుత్ మొద్కులైన ప్రభుత్వ సేవలపై ఎప్పటికప్పుడు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామన్నారు. ఈ ఫీడ్‌బ్యాక్‌లో వ్యతిరేకత వచ్చిన అధికారులు, సిబ్బందికి ఒకటికి రెండు సార్లు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, అప్పటికి వ్యతిరేకత వస్తున్న వారి పై క్రమశిక్షణ చర్యలు తప్పవన్నారు. ప్రజలందరూ సంతృప్తి చెందేలా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించాలన్నారు. గ్రామ వార్డు సచివాలయం పరిధిలో మనమిత్ర యాప్ గురించి అవగాహన కలిగించాలన్నారు. సిటిజన్, రైస్ కార్డ్స్ ఈకేవైసి, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ప్రక్రియలు వేగవం తం చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్‌వో ఉదయభాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి , డ్వామా పిడి గంగా భవాని, జెడ్పి డిప్యూటీ సీఈవో మోహన్‌రావు, విద్యుత్, ఆర్‌డబ్ల్యుఎస్, ఎస్‌ఈలు విజయన్, వెంకటరమణ, ఐటిడిఏ పివో మల్లికార్జున్‌రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు ప్రతి రైతు చేసుకోవాలి



**సైదాపురం, ఏప్రిల్ 21 ప్రభాతవార్త** మండలంలోని రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని కమ్మవారిపల్లి గ్రామంలో భూ సార పరీక్షలు వరిలో ప్రత్యా మ్నాయ పంటలపై రైతులకు సోమవారం అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూక్ష్మ, స్థూలపోషకాల యొక్క స్థాయిని, స్థితిగతులను మట్టిపరీక్షల ఫలితాల ఆధారంగా నిర్ణయించబడుతుందని కావున ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అలాగే వరిలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రాజశేఖర్, పుష్ప, కుమారి, రైతులు పాల్గొన్నారు.

## పురుగు మందుతాగి మహిళ మృతి



**బిట్రగుంట ఏప్రిల్ 2 (ప్రభాతవార్త బోగోలు** మండలం అల్లిమడుగు పంచాయతీ లోని కడనూతల గ్రామానికి చెందిన చల్లా. ఆదినారాయణమ్మ (55)ఈనెల 19 వ తేదీన పురుగుమందు తాగి చికిత్స పొందుతూ చెన్నై లోని ప్రైవేట్ వైద్యశాల లో ఆదివారం మృతి చెందిందని, కాగా సోమవారం మృతదేహానికి శవపరీక్ష నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు బిట్రగుంట పోలీస్ లు తెలిపారు. కుటుంబకలహాలే ఆత్మహత్య కు కారణం అని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు కోనలో బ్రహ్మోత్సవాలపై సమీక్షా సమావేశం



**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్21 ప్రభాతవార్త** మే నెల 8వ తేది నుండి జరగనున్న శ్రీ పెనుశిల లక్ష్మీనంసింహ స్వామి వారి బ్రహ్మోత్స వాలకు సంబంధించి చేయవలసిన ఏర్పాట్లపై మంగళవారం పెంచలకోనలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి సోమవారం తెలిపారు. కోనలోని కాకతీయ కమ్మ సత్రంలో నెల్లూరు ఆర్‌డిఓ ఆధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమీక్షలో బ్రహ్మోత్స వాలలో భక్తుల సౌకర్యార్థం వివిద శాఖల ద్వారా చేపట్టవలసిన వివిద అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తారని వివిద శాఖలకు చెందిన అధికారులు తప్పని సరిగా ఈ సమీక్షకు హాజరు కావాలని ఆయన కోరారు.

## వైసీపీ ఎస్సీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఉదయభాస్కర్



కోవూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త : విజయవాడలోని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్రస్థాయి ఎస్సీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ వైసీపీ ఎస్సీ అధ్యక్షులు ఉదయభాస్కర్ , వైసీపీ ఎస్సీ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుదాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు.

## పూర్తి అక్షరాస్యత దిశగా కోవూరు నియోజకవర్గం



**కోవూరు, ఏప్రిల్ 21 ప్రభాతవార్త** : కోవూరు నియోజ కవర్గాన్ని జిల్లాలో కెల్లా పూర్తి అక్షరాస్యత నియోజకవర్గంగా తీర్చిదిద్దేలా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పట్టుబట్టారు. ఇటీవల కాలంలో మొత్తం నియోజకవర్గంలో సచివాలయాల వారీగా ఎంతమంది నిరక్షరాస్యులు ఉన్నారు అనే విషమాన్ని సమగ్రంగా గుర్తించారు. మొత్తం కోవూరు నియో జకవర్గంకు సంబంధించి 21993 మందిని నిరక్ష రాస్యులుగా గుర్తించారు. అందులో 8832 పురుషులు కాగా.. 13161 మంది మహిళలుగా గుర్తించడం జరిగింది. మొత్తం ఐదు నెలల కాల వ్యవధిలో వీరందరినీ పూర్తిగా అక్షరాస్యులుగా చేసేందుకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. కోవూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి ఇటీవల జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో చర్చించి గ్రామస్థాయి నుంచి మండల స్థాయ వరకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో రాత్రి వేళల్లో ఈ గుర్తించిన నిరక్షరాస్యులకు స్వచ్ఛందంగా వీరిని అక్షరాస్యులుగా మార్చేందుకు క్లాసులు ఏర్పాటు చేసి వారందరినీ పూర్తి స్థాయిలో అక్షరాస్యులుగా మార్చేందుకు తగు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి నియోజకవర్గంలోని ఐదు మండలాల వారీగా ఎంపీడీవో ఎంఈవోలు ఏపీఎంలతో ప్రత్యేక సమీక్ష కూడా ఎమ్మెల్యే నిర్వహించారు.

**నేడు ప్రత్యేక సమావేశం** కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ఎంపీడీవోలు, ఎంఈవోలు, ఏపీఎంలు కమ్యూనిటీ మొబిలైజర్లతో ఈ అక్షరాస్యతకు సంబంధించి ప్రత్యేక సమావేశాన్ని నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు హాజరు కానున్నారు.

## సౌరశక్తి వినియోగాన్ని పెంపొందించడమే లక్ష్యం



**నెల్లూరు , ఏప్రిల్ 21 ప్రభాతవార్త** విద్య సౌరశక్తి వినియోగన్ని గానానియంగా పెంచడనే తమ లక్ష్యమని ఫ్రేయర్ ఎనర్జీ డైరెక్టర్ రాధికా చౌదరి పేర్కొన్నారు. సోమవారం నగరంలో ఆ సంస్థ నూతన శాఖ ప్రారంభం జరిగింది. ఈ సందరంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ పవర్ వినియోగానికి అద్బుతమైన రాయి తీలను అందిస్తునాయ న్నా రు.వీటితో రూఫ్ సోలార్‌ని ఏర్పాటుచేసి సూర్యశక్తి ని గ్రహిం చి విధ్యుత్ ని సృష్టించడం జరుగుతుందన్నారు. సంస్థ ఎండి సౌరాబ్ మర్జా మాట్లాడుతూ 2014 లో ప్రారంభమైన తమ సంస్థ దేశావ్యాప్తంగా వేలమంది వినియోగదారులకి నమ్మకమైన సేవలని అందిస్తుందనానరు.సన్ రూపం సోర్ల్ సంస్థల్లో అగ్రగామిగా ఉన్నామని పేర్కొన్నారు.సామాన్యులకి కూడా అందుబాటులో సౌర విధ్యుత్ ని అందించేందుకు అని చర్యలు చెప్పాడుతుమ్మన్నారు. వినియోగదారులకి మరిన్ని మెరుగైన సేవలని అందించేందుకు నూతన శాఖలని ఏర్పాటు చేస్తునమని స్పష్టం చేసారు.. ఈ వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి లు పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. గృహ, వాణిజ్య, అవసరాల్లో విద్యుత్ వాడకాన్ని తగించేందుక తమ సౌరవిధ్యుత్ పథకాలు ఉపకరిస్తాయని, అందరూ తమని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రంలో సంస్థ

## గురురామ్ రతన్ జీ బాబా మహాస్థూపం గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోంది



**కందుకూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** : గురురామ్ రతన్ జీ బాబా 108 అడుగుల స్థూపం భవిష్యత్తులో గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని మాజీ మంత్రి, స్థూపం ప్రారంభోత్స వ సభాధ్యక్షులు మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మచిలీపట్నం గూడూరు దగ్గర మానసాదేవి చారిటబుల్ ట్రస్టు గురుదత్త కేంద్రం ఆధ్వర్యంలో నిర్మించిన బాబా వారి మహాస్థూపం ప్రారంభోత్స వ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి అతిదులుగా మనసా దేవి, పవన్ కుమార్ శ్రీ విశ్వయోగివిశ్వం జి మహారాజ్, మచిలీపట్నం పార్ల మెంట్ సభ్యులు వి.బాలసౌరి, మాజీ మంత్రి ఎం.కాశిరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి, పెడన ఎమ్మెల్యే కాగితపు కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# విధుల నిర్వహణలో అందరి సహకారం మరువనిది

## కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 21 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ గా విధుల నిర్వహణలో అధికారులు ఉద్యోగులు ,సిబ్బందిల అందరి సహకారం మరువలేనిదని ధన్యవాదాలు తెలిపారు.బదిలీపై వెళ్తుతున్నందుకు సూర్యతేజ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సూర్య తేజ ఆత్మీయ వీడ్కోలు సన్మానము కార్యక్రమాన్ని ఇంచార్జ్ కమిషనర్ వై.ఓ. నందన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పాల్గొని నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా సూర్యతేజ అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ముందుగా వేద పురోహితులు సూర్య తేజను సాదరంగా ఆహ్వానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో సూర్యతేజ ఉత్తమ ప్రతిభను కనబర్చి పాలనలో సహకరించారని, ప్రభుత్వం సూచించిన ఏ.పి.టి.ఎస్ ఎండీ గా నూతన విధుల్లో కూడా ఇలాంటి ప్రతిభనే ప్రదరిస్తారనిఆకాంక్షించారు. మరో ముఖ్య అతిధి జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో శాంతి భద్రతలను పరి రక్షించడంలో ఎంతగానో సమన్వయంతో సహకరించారని, నూతన విధుల్లో మరింత ఉన్నతిని సాధించాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ సూర్యతేజతో ఉన్న అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు. విజయవాడ వరదల సమయంలో సూర్యతేజ అందించిన సేవలు అపూర్వమని కొనియాడారు. సూర్య తేజ మాట్లాడుతూ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సమయం నుంచి విధుల్లో సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నగరపాలక సంస్థ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం విభాగాల వారీగా సూర్యతేజ దంపతులను గజమాలలతో అభినందించి అందరూ సన్మానించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో సూర్య తేజ సతీమణి అమూల్య, నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

